క్లుప్తంగా

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లె గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చైత్రమాసం రెండవ శనివారం సందర్భంగా స్వామి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. భక్తుల దర్శనార్థం స్వామివారిని ప్రత్యేక అలంకరించారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించుకున్నారు. భక్తులకు ఆలయ పూజారి పెంచలయ్యస్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

హంసవాహనంపై ఆదిచెన్నకేశవుడు

బద్వేలు అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత ఆదిచెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ వాకమళ్ల రంగారెడ్డి, వైస్‌చైర్మన్ చెన్నకృష్ణారెడ్డి, సభ్యులు వాకమళ్ల నారాయణరెడ్డి, వసుంధరమ్మ, సుశీలమ్మ, కృష్ణకుమారి, ఆలయ అర్చకులు రమేష్ శర్మ, సత్యనారాయణశర్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చాపాడు ఎంపీడీఓగా రహంతుల్లా



చాపాడు : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రహంతుల్లా శనివారం బాధ్యతలు చేపట్టారు. చాపాడు ఎంపీడీఓగా పని చేస్తున్న మహబూబ్ బీ ఇటీవల జరిగిన ఎన్నికల బదిలీల్లో భాగంగా కలసపాడు నుంచి ఇక్కడి బదిలీపై వచ్చారు. అయితే ఉన్నతాధికారులు రెండు రోజుల క్రితం మహబూబ్ బీని చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. దీంతో ఎర్రగుంట్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓపీఆర్డీగా పనిచేస్తున్న రహంతుల్లాను చాపాడు మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈ మేరకు బాధ్యతలు చేపట్టిన ఈయన మాట్లాడుతూ మండల పరిధిలో నెలకొన్న మంచినీటి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, ఎలాంటి సమస్యలు ఉన్నా పంచాయతీ కార్యదర్శులు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రెండు నామినేషన్లు దాఖలు

ప్రొద్దుటూరు : స్థానిక వైఎంఆర్ కాలనీ పరిధిలోని డ్రైవర్ కొట్టాలుకు చెందిన టి.కరుణాకర్ జై భీమ్ రావు భారత్ పార్టీ తరఫున, న్యాయవాది పుత్తా లక్ష్మిరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా శనివారం నామినేషన్లు వేశారు. ఈఆర్ఓ కౌసర్‌బాను వారు నామినేషన్ల పత్రాలు అందజేశారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రొద్దుటూరు కల్చరల్ : ఎండలు ఎక్కువగా ఉన్నాయని, బయట తిరిగితే వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఉపవిద్యాశాఖాధికారి జి.కృష్ణప్ప సూచించారు. ఎండాకాలం దృష్ట్యా విద్యార్థినీలు ఎక్కువగా మంచినీరు తీసుకోవాలన్నారు. స్థానిక వైవీఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో శనివారం వాటర్ బెల్ సమయంలో విద్యార్థినులతో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎండా కాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కాశీ ప్రసాద్‌రెడ్డి, హిందీపండిట్ గీత తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుపై అవగాహన కల్పించాలి

అట్లూరు : ఖరీఫ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని బద్వేలు వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు ఎం.నాగరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో వ్యవసాయ డివిజన్ పరిధిలోని వ్యవసాయాధికారులకు, ఆర్బీకే సహాయకులకు ఖరీఫ్ సీజన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతుభరోసా కేంద్రాల పరిధిలోని రైతులు సాగు చేసే పంటల వివరాలు.. ఆ పంటలకు సంబంధించి పచ్చిరొట్టె ఎరువులు, విత్తనాలు, ఎరువులకు సంబంధించిన వివరాలు రైతులకు వివరించాలన్నారు. అలాగే చౌడుభూముల్లో మట్టి నమూనాలు సేకరించాలని, సేకరించిన నమూనాలను భూసార పరీక్ష కేంద్రానికి పంపాలని సూచించారు. రైతుభరోసా మ్యాగజైన్‌లో వచ్చిన వివిధ రకాల పంటలు, వాటిలో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో అట్లూరు, సిద్దవటం, గోపవరం, బద్వేలు వ్యవసాయాధికారులతో పాటు ఆయా మండలాల్లోని రైతు భరోసా కేంద్రాల సహాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి


మైదుకూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రజలందరి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపిస్తాయని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే సమక్షంలో ఖాజీపేట మండలం కొత్తపేటకు చెందిన 100 కుటుంబాలు, మైదుకూరు పట్టణంలోని 13వ వార్డు శ్రీరామ్‌నగర్‌కు చెందిన 70 కుటుంబాలు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా శ్రీరామ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర పరిపాలనలో ఎన్నడూ లేని విధంగా పెనుమార్పులు తీసుకొచ్చారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేశారని పేర్కొన్నారు. నాడు–నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్చారని కొనియాడారు. విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, రైతులకు రైతు భరోసా, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు అందించారని వివరించారు. 13వ వార్డులో 387 మంది తల్లులకు అమ్మ ఒడి కింద రూ.16.38 లక్షలు, విద్యాదీవెన కింద 250 మందికి రూ.9.19 లక్షలు, వసతి దీవెన కింద 198 మందికి రూ.34.61 లక్షలు, రైతు భరోసా కింద 211 మందికి రూ.95.90లక్షలు, పంటల బీమా కింద 81 మందికి రూ.21.27 లక్షలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితర 462 మందికి పింఛన్ కానుకగా రూ.4.38 కోట్లు, ఆసరా కింద 494 మందికి రూ.1.32 కోట్లు, సున్నా వడ్డీ కింద 684 మందికి రూ.33.76 లక్షలు ఈ విధంగా 13వ వార్డు పరిధిలోనే రూ.15.14 కోట్లు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, భరత్‌కుమార్ రెడ్డి, కేపీ లింగన్న, గుడిపాడు బాబు, కూశెట్టి రాయుడు, మూలే సుధాకర్‌రెడ్డి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్న

ఖాజీపేట : సీఎం జగనన్న సంక్షేమ సారథి.. ఆయన పాలనలో అర్హులందరికీ న్యాయం జరిగిందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు శెట్టిపల్లి అశోక్ రెడ్డి అన్నారు. పుల్లూరు పంచాయితీలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పేదల పక్షాన నిలిచారని కొనియాడారు. పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, పుల్లూరు మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్, సర్పంచ్ ఏసురత్నం, ఎంపీటీసీ సుజానమ్మ, నాయకులు హఫీజుల్లా, లక్ష్మిరెడ్డి, రెడ్యం రామకృష్ణారెడ్డి, ఆంజనేయకొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డి పాల్గొన్నారు.


పుల్లూరులో ప్రచారం చేస్తున్న శెట్టిపల్లి అశోక్‌రెడ్డి

జగనన్న కృషి అభినందనీయం

ముస్లింల సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర హజ్ కమిటీ అధ్యక్షుడు గౌస్‌ఆజం కొనియాడారు. ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయితీలోని సర్వర్‌ఖాన్ పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని ప్రశంసించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో కడప రీజనల్ ఆర్టీసీ మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కేసీకెనాల్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి , పుల్లూరు మాజీ ఉప సర్పంచ్ ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

దళితవాడలు వైఎస్సార్‌సీపీకి కంచుకోటలు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : దళితవాడలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలుగా ఉన్నాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు టీడీపీ మాజీ కౌన్సిలర్ భ్రమరాంబ, ఏసుదాసు దంపతులు 50 మందితో కలసి శనివారం వైఎస్సార్‌సీపీలో చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పరిపాలనకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని తెలిపారు. జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లింలపై ప్రత్యేక శ్రద్ధ చూపారని, సంక్షేమ పథకాల ద్వారా వారు అభివృద్ధి చెందారన్నారు. ప్రొద్దుటూరు పట్టణానికి సంబంధించి తాగునీరు అందించడం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టడంతో ప్రజలు తనను ఆదరిస్తున్నారన్నారు. పేదరికంలో ఉన్న మాజీ కౌన్సిలర్ తమ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. మాజీ కౌన్సిలర్ భ్రమరాంబ, ఏసుదాసు దంపతులు మాట్లాడుతూ తాము మొదటి నుంచి టీడీపీ నాయకుడు మల్లెల లింగారెడ్డి వర్గంలో కొనసాగినట్లు తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి గతంలో తమ పట్ల ప్రదర్శించిన తీరు నచ్చలేదన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు అన్ని వర్గాలను ఆదరిస్తారని, ఆయన హయాంలో పట్టణం అభివృద్ధి జరిగిందన్నారు. కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య ప్రకాష్, రాజుపాళెం మాజీ ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు స్నూకర్ భాస్కర్, కమ్మక్క, చంద్ర, ఓబులేసు, రవి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు వైఎస్సార్

మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డుకు చెందిన టీడీపీ మాజీ కౌన్సిలర్, ముస్లిం నాయకుడు జమాలుద్దీన్ తన కుటుంబ సభ్యులు, బంధువులతో కలసి శనివారం రాచమల్లు శివప్రసాదరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ, బీజేపీతో పొత్తుపెట్టుకోవడం ముస్లింలకు నచ్చడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి చరిత్రలో మహనీయుడుగా నిలిచిపోయారని కొనియాడారు. వార్డు ఇన్‌చార్జి హిదాయత్, ముస్లిం నాయకుడు వల్లి దాదాపీర్, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఫరీద్ బాషా, 25వ వార్డు ఇన్‌చార్జి నూరి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

రాజుపాళెం : మండల కేంద్రమైన రాజుపాళెంలో లాయర్ మొప్పె చంద్రశేఖర రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కొత్తపల్లె వెంకట సుబ్బమ్మ ఆధ్వర్యంలో శనివారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీ 30 కుటుంబాలకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మొప్పె జగదీశ్వరరెడ్డి, వాసుదేవ రెడ్డి, నంద్యాల భాస్కర్ రెడ్డి, ఇరగంరెడ్డి సతీష్ రెడ్డి, సింగం గురివి రెడ్డి, యాడికి లక్ష్మీసూరా రెడ్డి, రాచంరెడ్డి దస్తగిరిరెడ్డి, రామసుబ్బారెడ్డి, గోపాల్‌రెడ్డి, కేశవ రెడ్డి, రమణారెడ్డి, పల్లా సంజీవరెడ్డి, వార్డు సభ్యులు ఓబులేసు (మింటు), నరసింహుడు, ఇస్మాయిల్, అమీర్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, సర్వజ్ఞ స్కూల్ కరస్పాండెంట్ నంద్యాల వెంకటశివారెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే మాట్లాడారు. మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాలూరు ఇంద్రసేనారెడ్డి, నంద్యాల రామకృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, ఎం. వెంకటసుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య, నంద్యాల జనార్దన్ రెడ్డి, పాలూరు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నీటి పథకాలకు అధిక ప్రాధాన్యత


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ ఎస్.రమణ

ప్రొద్దుటూరు : నీటి పథకాల కొత్త పనులు, మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.రమణ తెలిపారు. శనివారం స్థానిక విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ప్రొద్దుటూరు డివిజన్‌లోని ప్రొద్దుటూరు, రాజుపాళెం, జమ్మలమడుగు, మైలవరం, ముద్దనూరు, పెద్దముడియం, కొండాపురం, ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె, కమలాపురం మండలాల క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ వేసవి కాలంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత కారణంగా విద్యుత్ వాడకం పెరుగుతోందన్నారు. లో ఓల్టేజి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలసత్వం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లను, లైన్లను ముందస్తుగా మరమ్మతులు చేసి అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంస్థ నెల రోజుల విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులకు ఇస్తోందని, విద్యుత్ బకాయిల వసూళ్లలో రాజీ వద్దని, వసూళ్లపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాణాల ప్రకారం వినియోగదారులకు విద్యుత్ సేవలు నిర్దేశిత సమయంలో పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులు తిరిగి వినియోగదారులకు పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఏ ఆఫీసులో ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శ్రీనివాసులురెడ్డి, డీఈలు, ఏఈలు, జేఈలు, అకౌంట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రాక

ప్రొద్దుటూరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదివారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 6.30 గంటలకు 31వ వార్డు పరిధిలోని వసంతపేట రామాలయం నుంచి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డితో కలసి ఎంపీ ఎన్నికల ప్రచారం చేయనున్నారు. 7.30 గంటలకు కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని కానపల్లె గ్రామానికి వెళ్లనున్నారు. తర్వాత రాజుపాళెం మండలంలోని కొట్టాల గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎంపీ పాల్గొంటారు. ఉదయం 9 గంటలకు రాజుపాళెంలో మండల నాయకులతో ఎంపీ సమావేశం నిర్వహించనున్నారు.

పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రొద్దుటూరు కల్చరల్ : పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సూపరిండెంట్ జి.కిరణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా తపాలా జీవిత భీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు. రూ.549లకు రూ.10లక్షలు యాక్సిడెంటల్ డెత్, శాశ్వత అంగవైకల్యానికి రూ.10లక్షలు, ప్రమాదం జరిగితే రూ.1లక్ష వరకు పొందవచ్చన్నారు. రూ.749లకు యాక్సిడెంటల్ డెత్‌కు రూ15లక్షలు, శాశ్వత వైకల్యానికి రూ.15 లక్షలు అందిస్తామన్నారు. ఇద్దరు పిల్లలకు ఒక లక్ష రూపాయలు విద్యాప్రయోజనం, అంత్యక్రియల కోసం రూ.5 వేలు అందిస్తామన్నారు.

ప్రొద్దుటూరు కాంగ్రెస్ అభ్యర్థి పీఎండీ నజీర్

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా షేక్ పూల మహమ్మద్ నజీర్‌ను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు నజీర్‌కు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శనివారం బీ ఫాంను అందజేశారు. పీఎండీ నజీర్ ప్రస్తుతం ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు.

ఈతకు వెళ్తున్నారా.. జాగ్రత్త


విద్యార్థులకు సూచనలిస్తున్న అగ్నిమాపక అధికారి రఘునాథ్

ప్రొద్దుటూరు క్రైం : వేసవి సెలవులు వచ్చాయంటే చాలు ఈత కోసం విద్యార్థులు తాపత్రయపడుతుంటారు. ఈత సరదా కొన్ని సార్లు ప్రాణాల మీదకు తెస్తుందని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ హెచ్చరించారు. స్థానిక ఎద్దుల వెంకట సుబ్బమ్మ బాలికల పాఠశాలలో శనివారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులు పెద్దల తోడు లేకుండా ఈతకు వెళ్లరాదని సూచించారు. పిల్లలు ఈతకు వెళ్లేటప్పుడు ఐదు లీటర్ల ఖాళీ క్యాన్ గానీ గాలినింపిన ట్యూబ్ లేదా పొడవాటి తాడును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. డ్రై కెమికల్ పౌడర్, కార్బన్‌డయాక్సైడ్ ఫోం, అగ్నిమాపక పరికరాలు ఉపయోగించే విధానాన్ని విద్యార్థులకు తెలియచేశారు. ఏదైనా పొగలో చిక్కు కున్నప్పుడు తడి బట్ట ముఖానికి చుట్టుకోవడం ద్వారా పొగ కణాలు పీల్చకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ కృష్ణప్ప, పాఠశాల హెడ్‌మాస్టర్ కాశీప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

మైదుకూరు : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మైదుకూరు అగ్నిమాపక కేంద్రం పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించామని కేంద్రం అధికారి కేపీ వెంకటరమణ తెలిపారు. శనివారం మైదుకూరు ఆర్టీసీ డిపోలో అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులకు కరపత్రాల ద్వారా అగ్ని ప్రమాదాలు వాటి నివారణపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. అగ్నిమాపక పరికరాలు పనితీరు వాటి ఉపయోగాలను తెలియజేశామన్నారు. వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్టీసీ డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు


చియ్యపాడులో బండలాగుతున్న సేద్యపు ఎద్దులు

చాపాడు : మండలంలోని చియ్యపాడు గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా మూడో రోజు శనివారం సేద్యపు ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సమీపంలో నిర్వహించిన బండలాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీలను ఎంపీటీసీ, మాజీ జెడ్పీటీసీ బాలనరసింహారెడ్డి, ఇన్‌చార్జి సర్పంచ్ ఓబులేసు ప్రారంభించారు. పోటీల్లో చెన్నూరు మండలం ఓబులంపల్లెకు చెందిన సతీష్‌కుమార్‌రెడ్డి ఎద్దు ప్రథమస్థానంలో, మైదుకూరు మండలం పోతిరెడ్డిపల్లెకు చెందిన చాగంరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎద్దులు ద్వితీయ స్థానంలో, ప్రొద్దుటూరు మండలం ఈశ్వర్ రెడ్డినగర్‌కు చెందిన కేశవ ఎద్దులు మూడో స్థానంలో, కడప మండలం రూకవారిపల్లెకు చెందిన విద్య ఓబుళరెడ్డి ఎద్దులు నాలుగో స్థానం, ఖాజీపేట మండలం చెన్నముక్కపల్లెకు చెందిన చెప్పలి నాగశివ ఎద్దులు ఐదో స్థానంలో గెలుపొందాయి. గెలుపొందిన ఎద్దుల యజమానులకు మొదటి బహుమతి రూ.40 వేలు, కోదండరామస్వామి దేవాలయం, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, ఎంపీటీసీ బాలనరసింహారెడ్డి, తృతీయ బహుమతి రూ.20 వేలు, మండల అధ్యక్షుడు లక్షుమయ్య, నాలుగో స్థానంలో నిలిచిన ఎద్దులకు రూ.15 వేలు, సర్పంచ్ ఓబులేసు, ఐదో స్థానాన్ని దక్కించుకున్న ఎద్దుల యజమానికి రూ.10 వేలు, పెద్ద ఓబుళరెడ్డి కుటుంబీకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాఘవ రెడ్డి, రమణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలుస్తాం


లక్ష్మీపేట సచివాలయంలో పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

చాపాడు : సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలనే ఉద్దేశంతోనే రాజీనామా చేశామని లక్ష్మీపేట, వెదురూరు గ్రామాలకు చెందిన వలంటీర్లు తెలిపారు. మండల పరిధిలోని లక్ష్మీపేట గ్రామ సచివాలయంలో 11 మంది, వెదురూరు సచివాలయంలో 9 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేసి.. రాజీనామా పత్రాలను శనివారం పంచాయతీ కార్యదర్శులు వెంకటనాయుడు, ప్రతాప్ ద్వారా ఎంపీడీఓ రహంతుల్లాకు అందజేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన వలంటీర్లు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రభుత్వ హయాంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించామని, ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో వలంటరీ వ్యవస్థ అడ్డు వస్తుండటంతో రాజీనామా చేశామన్నారు.

మంచి నాయకుడికి అండగా ఉందాం

ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి


చింతలపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి


బద్వేలు అర్బన్ : వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ జెడ్పీటీసీతో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

కలసపాడు : ఎల్లప్పుడూ ప్రజల బాగు కోసమే ఆలోచించి వారికి మేలు చేయాలని నిరంతరం పాటుపడే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి నాయకుడికి ప్రజలందరూ అండగా నిలవాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చింతలపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం పాటుపడ్డారని కొనియాడారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ప్రజలను వృద్ధిలోకి తీసుకురావాలని ఆయన నిరంతరం కృషి చేశారని ప్రశంసించారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో లక్షల కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల రూపంలో నేరుగా లబ్ధిదారులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, నారాయణయాదవ్, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, వావిళ్ల ప్రభంజన్‌కుమార్, వావిళ్ల గురయ్య, అంకిరెడ్డి, టి.సురేష్, కో ఆప్షన్ మెంబర్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

మేలుచేసిన ప్రభుత్వానికి అండగా నిలవండి

బద్వేలు అర్బన్ : పేదల అభ్యున్నతే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోసారి అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 21, 22వ వార్డులోని రామాంజనేయనగర్, తెలుగుగంగకాలనీ, గాంధీనగర్‌లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారని కొనియాడారు. అవినీతి రహిత సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, బాలమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, కౌన్సిలర్లు ఓబుల్‌రెడ్డి, కరీముల్లా, దుద్దుకూరు సత్యనారాయణ, చెన్నయ్య, శివయ్య, నాగేశ్వర్‌రావు, ముంతాజ్, పల్లెసుబ్బారెడ్డి, మౌలాలి, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ నాయకులు నారాయణ, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే బద్వేలు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని కడప ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తిప్పనపల్లె పంచాయతీ వెంకటశెట్టిపల్లె గ్రామంలో శనివారం మాజీ జెడ్పీటీసీ బీరంశశిధర్‌రెడ్డి, ఆయన సోదరులు మధు, సతీష్‌రెడ్డిలతో పాటు 100 కుటుంబాలు టీడీపీ నుండి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా వెంకటశెట్టిపల్లెలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలో వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా రూ.1,900 కోట్లు ఆయా వర్గాల ప్రజలకు నేరుగా అందించడం జరిగిందని, అలాగే రూ.1,400 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, తెలిపారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన జగనన్నకు నియోజకవర్గ ప్రజలంతా అండగా నిలిచి ఎంపీ అభ్యర్థి అయిన తనను, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక నాయకులు రాజశేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ గెలుపే లక్ష్యంగా యువత పనిచేయాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని బయనపల్లె నుంచి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.33 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి చరిత్ర సృష్టించారన్నారు. విద్యార్థులు, యువతలో నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సొసైటీని ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చి జాబ్‌మేళాల ద్వారా లక్షలాది ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. ముఖ్యంగా బద్వేలు నియోజకవర్గంలో సెంచరీ పానెల్స్ పరిశ్రమను ఏర్పాటు చేసి దాదాపు 2 వేలకు పైగా ఉద్యోగాలు స్థానిక యువతకు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. యువత సైనికుల్లా పనిచేసి బద్వేలు నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, యువజన విభాగం నాయకులు సాయినారాయణరెడ్డి, హరిక్రిష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

దూసుకుపోతున్న వైఎస్సార్‌సీపీ

అట్లూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డిని గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని అట్లూరులో శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బోవిళ్ల చిన్నసూరారెడ్డి, సిద్దవటం పెంచల్‌రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండామాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరి రామకృష్ణారెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండా మల్లికార్జున రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మన్నెంమల్లి కార్జునరెడ్డి, స్థానిక సర్పంచ్ యల్లమ్మ, మండల నాయకులు పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగంలక్ష్మీనరసారెడ్డి, సుబ్బరాయుడు, వీరారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.